కథ

# అమ్మ నేర్పిన పాట

ఎనుగంటి వేణుగోపాల్



గీతిక చాలా బాగా పాడుతుంది. ఆమెకి పాడడమంటే ఇష్టం. పాటంటే ప్రాణం.

ఆ అమ్మాయికి పదిహేనేండ్లుంటాయి. టెన్త్‌లో ఉంది. బాగా చదువుతుంది కూడా. పాట, చదువు రెండూ రెండు కళ్లులాంటివి ఆమెకు.

కమ్మని గాత్రం ఆ పాపకు దేవుడిచ్చిన వరం. ఆమె గుండె చప్పుడు కూడా లయబద్ధంగా ఉంటుందని మెచ్చుకుంటారట.

గీతిక పాడితే-

పాటలోని పల్లవికే ప్రాణం లేచొస్తుంది. పంట చేలు వ్యయారంగా నర్తిస్తుంది. పైరగాలి హుషారుగా గంతులేస్తుంది. సెలయేటి కెరటాలు సవ్వడిమాని తీరం ఎదపై సేదదీరుతాయి. కోయిలమ్మ కూత మరచి కొమ్మ ఒడిలో విశ్రమిస్తుంది.

అంత కమ్మని గాత్రం ఆ అమ్మాయిది!

గీతిక పుట్టకముందే వాళ్ళమ్మ రాగిణి ఎదలోగిలిలో మొదట పాటే ఊయలలూగింది. రాగిణికి సరిగమలు పలికించడం తెలుసు. చరణాల స్పర్శతో స్వరాల్ని సవరించడం తెలుసు.

రాగిణికి నలుగురి నడుమ పాడాలని ఉండేది. పాటతో కరిగి పరవశించాలని ఉండేది. కుదర్లేదు. ఆట పాట వంకతో ఆడపిల్ల పది మంది ముందు వేదిక లెక్కడం, కచేరీలు చేయడం ఆమె నాన్నకి ఇష్టం ఉండేదికాదు. సనాతన ఆచారాలు, సంప్రదాయాల మడి కప్పుకున్న ఆ తండ్రికి తన కూతురు పాడడం అయిష్టంగా ఉండేది. ఇంట్లో కూనిరాగం వినపడ్డా మందలించేవాడు. కూతురి ఆశల రెక్కల్ని ఆదిలోనే తుంచేసాడు.

అలా ఓ కమ్మన్నైన పాట రాగిణి గుండె గొంతుకలోనే కలగా ఒదిగి పోయింది. ఆమె కన్నీటి ఊటల మాటున మసకబారింది. పెళ్లి, పిల్లలు, బాధ్యతల మధ్యన రాగిణి రాగాలాపన అనవరతం ఆలాపనగానే మిగిలిపోయింది.

చెదిరిన వర్ణాలు ఆకాశపు అంచున చేరి రంగుల హరివిల్లై తిరిగి పొదగబడినట్టు...

పగిలిన రాగిణి గానస్వప్నం-

చక్కని పాటై గీతిక కంఠస్వరాన సప్తస్వర మధురిమగా జాలువారింది.

రాగిణి తన పాపకి 'పాట'ని ఉగ్గుపాలతో రంగరించింది. 'పల్లవి'ని నుడికారంగా మలచింది. 'చరణాల' లాలితో జోలపాడింది.

కూతురి పాటను తన పాటగా చేసుకొని మురిసిపోతుంటుందా తల్లి, భార్య అభిరుచికి ఆలంబనగా నిలబడ్డాడు సందీప్. తల్లీకూతుళ్ళ అభిప్రాయాలను ఏనాడూ వ్యతిరేకించలేదతను.

గీతికను గొప్ప గాయకురాలిగా చూడాలన్నదే రాగిణి ఆకాంక్ష. అందుకు తగినట్టుగానే తల్లి సంరక్షణలో నిరంతరం సాధన చేస్తుందా అమ్మాయి.

పాటల పోటీలు ఎక్కడ జరిగినా రాగిణి మిస్ చేయదు. కూతుర్ని పోటీలో నిలబెడుతుంది. వెంటతనుంటుంది. గీతిక పాల్గొందంటే ఫస్ట్‌ప్రైజ్ ఆమెని వరించాల్సిందే.

అలాంటి తరుణంలో-

ఓ ప్రముఖ టీ.వీ. ఛానెల్ వాళ్ళు నిర్వహిస్తున్న 'పాడుతా - జూనియర్స్ కాంటెస్ట్' షోలోకి ఎంటరయ్యింది గీతిక. తల్లిదండ్రుల ఆశలన్నీ కూతురిపైనే!

ఎపిసోడ్స్ మీద ఎపిసోడ్స్ రసవత్తరంగా నడుస్తున్నాయి. గానప్రియుల చెవులన్నీ ఆ ప్రోగ్రామ్ మీదే. న్యాయనిర్ణేతలు ఏ పాట ఇచ్చినా అద్భుతంగా పాడి అందరి ప్రశంసలందుకుంటోంది గీతిక.

టీవీలో ఆ ప్రోగ్రామ్ చూస్తోన్న లక్షలాది ప్రేక్షకులందరికీ గీతిక ఫేవరేట్ సింగర్‌గా మారింది. ఫైనల్స్‌లో ఆమె గెలుపుని కోరుతున్నారందరూ. ఆ అమ్మాయి పాటేకాదు, పాడుతున్నప్పుడు మూవ్‌మెంట్స్ కూడా ఆకట్టు కుంటాయందరిని. స్టైల్‌గా స్టైలిష్‌గా, ముద్దుగా ముగ్ధమనోహరంగా, క్యూట్‌గా ఉంటుంది. ఆ పాప నవ్వితే పూల జల్లు కురుస్తున్నట్టుంటుంది.

''పాడుతా - జూనియర్స్ కాంటెస్ట్'' ప్రోగ్రామ్ సెమీ ఫైనల్స్‌కు చేరుకుంది. నలుగురు బరిలో మిగిలారు. అందులో నుండి ఇద్దరు ఎలిమినేట్ అవుతారు. మిగతా ఇద్దరు ఫైనల్స్‌కు వెళతారు.

ఆ నలుగురిలో గీతికతో కలిపి ఇద్దరమ్మాయిలు. ఇద్దరబ్బాయిలు.

ఉత్కంఠ

పార్టిసిపేట్ అవుతోన్న పిల్లల్లోనే కాదు. కార్యక్ర

మాన్ని తిలకిస్తోన్న అందరి ఎదల్లోను ఉత్సుకత. సీనియర్ గాయకుల్ని తలపిస్తూ అద్భుతమైన పర్ ఫామెన్స్‌తో శ్రోతల్ని అబ్బురపరుస్తూ ఆ ప్రోగ్రామ్‌కి ఎనలేని క్రేజీ తెచ్చి పెడుతున్నారా చిన్నారులు.


సెమీఫైనల్స్ జరిగే ఉద్విగ్న సమయం ఆసన్నమైంది.

నలుగురికి నలుగురూ పోటాపోటీగా తలపడుతున్నారు. న్యాయ నిర్ణేతలే సందిగ్ధంలో పడ్డారంటే ఆ పసివాళ్ళ గాన కౌశలం ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. కేవలం అర మార్కు తేడాతో అబ్బాయిల్లో పెద్దబ్బాయిని, అమ్మాయిల్లో గీతిక కంటే చిన్నమ్మాయిని తొలగించాల్సి వచ్చింది.

మిగిలింది ఇద్దరు.

గీతిక... కృష్ణ!

గీతిక కంటే కృష్ణ మరీ చిన్నవాడు. పది పదకొండుంటా



యంతే. కానీ చిచ్చరపిడుగు.

రాగాన్ని సంధించి వదిలాడంటే మనసు లోతుల్లోకి తీయగా గుచ్చుకున్నట్టే. హృదయాలు తేలికపడి గాలిపటాల్లా గగనవీధిన విహరించాల్సిందే. మంత్ర ముగ్ధులై వినాల్సిందే. గీతికకి సరిజోడు.

ఆ ఇద్దరికీ ఇక ఫైనల్స్‌లో భేటీ!

గీతిక కుదురుగానే ఉంది. గెలిచి తీరుతానన్న ధీమా ఆమె కంఠం ఒలికించే గానంతో పెనవేసుకుపోయింది.

కృష్ణ మనసులోనే కొంత అపనమ్మకం, గీతికక్కను దాటలేనేమోనన్న సంశయం. పోటీ అన్నాక మరి తలపడక తప్పదుగా.

ఎవరికి వారే ఒళ్ళు దగ్గర పెట్టుకొని ప్రాక్టీసు మొదలెట్టారు.

ఆ రోజు ఫైనల్స్.

గెలుపు ఓటములు చెరి ఒకర్ని సమంగా పంచుకోబోయే తరుణం...

నిర్వాహకులు మొత్తం అయిదు రౌండ్స్ ప్లాన్ చేశారు. ఈ అయిదు రౌండ్స్‌లో అయిదు రకాల విభిన్నమైన పాటలు పాడ ల్సి ఉంటుంది.

మొట్టమొదట దేశభక్తి ీయం. సినిమా, ప్రైవేట్ ఏదైనా సరే. దేశభక్తి ప్రభ వాత్మకమై ఉండాలి.

రెండవ రౌండ్ జానపదం. ఏదైనా కావొచ్చు. ఇది కూడా పైన తెలిపినట్టు చాయస్.

మూడవ పాటగా ఆధ్యాత్మికమైనది పాడాల్సి ఉంటుంది. భక్తిరసం ఒలకాలి.

నాల్గవది కామెడీ సాంగ్. మేల్, ఫిమేల్ ఎవరు పాడినదైనా ఫర్వాలేదు. పట్టింపు లేదు. కామెడీ సాంగయితే చాలు.

ఇక చివరది.

సెల్ఫ్ చాయస్!

పాడే వారు తమకు నచ్చిన పాటలో ప్రావీణ్యం చూపవచ్చు. మెలోడీ, హాఫ్‌బీట్ ఇలా ఎనీసాంగ్,

ఓ సినీ స్టూడియోలో నాలుగో ఫ్లోర్‌లో రికార్డింగ్ జరుగుతోంది.

పోటీ భలేగా మొదలయ్యింది.

ఇద్దరూ ఇద్దరే అన్నంతిదిగా గట్టి పోటీతో తలపడుతున్నారు. కృష్ణ కూడా బాగా ప్రాక్టీస్ చేసినట్టున్నాడు. గీతకకి సమఉజ్జీగా నిలబడుతున్నాడు.

గానగంధర్వులను, యక్షకిన్నెర కింపురుషులను కుర్చీలో కూచోబెట్టి జడ్జిమెంట్ చేయమని కోరితే... వాళ్ళు సైతం ఎటూ తేల్చుకోలేక తడబాటుకి గురైనట్టు... ఆ పసివాళ్ళిద్దరూ గానామృతాన్ని చిలికిస్తున్నారు వీనుల విందుగా, పసందుగా.

చూస్తుండగానే తొలి నాలుగు రౌండ్స్ ఆహ్లాదకరంగా పూర్తయ్యాయి.

కానీ కామెడీ సాంగ్ చివర్లో కృష్ణ తడబాటుకి గురయ్యాడు. కృష్ణ తల్లి సంగీతకయితే గుండె వేగం హెచ్చింది. ఊహించనివిధంగా తిరిగి తనని తాను సంబాళించుకోగలిగాడా కుర్రాడు. హాయిగా ఊపిరి పీల్చింది సంగీత. ప్రేక్షకుల గ్యాలరీలో కూర్చొని ఉందామె.

వేదిక మీది ప్రతి అంశం వెసువెంటనే చిత్రీకరణ జరుపుకుంటోంది.

చివరి బిట్‌లోకి చేరుకున్నారు.

రెండవ తడవగా మరోస్మాల్ బ్రేకిచ్చారు రిలాక్సేషన్ కొరకు.

సమయం ముగిసాక తిరిగి యథావిధిగా కార్యక్రమం కొనసాగింది.

లాస్ట్‌రౌండ్‌లో మొదట కృష్ణకు అవకాశం వచ్చింది.

హుషారుగా మైకు ముందుకు వచ్చాడు.

యాంకర్ వేసిన ప్రశ్నకు సమాధానంగా ''ఒక్కడు సినిమాలోని పాట పాడబోతున్నాను'' అని చెప్పాడు.

హుందాగా గళం విప్పాడు.

''చెప్పవే చిరుగాలి చల్లగా ఎదగిల్లి
ఎక్కడే వసంతాల కేళీ... ఓ...
చూపవే నీతో తీసుకెళ్ళి...''

ఆ పాటకు ఒరిజనల్ గాయకుడైన ఉదిత్‌నారాయణ్ తిరిగి వేదికపై స్వయంగా పాడుతున్నంత తాదాత్మ్యతతో పాడుతున్నాడు కృష్ణ. ఆ కుర్రాడి అంకితభావం విస్మయపరుస్తోంది అందర్ని,

మైమరచి వింటున్నారంతా. భేష్ అనుకుంటున్నారు మనసులో. పాట ఊపుకీ వాడి జోరుకి.

అప్పుడు దొర్లిందొక పొరపాటు... అక్కడున్న వారి అంచనాల్ని తలక్రిందులు చేస్తూ .... పాట మధ్యలో--

''యమునా తీరాల కథ విన్పించేలా
రాధా మాధవుల జత వినిపించేలా''

అని పలుకుతుంటే ఆ కుర్రాడి చిన్నిపెదాలు అసంకల్పితంగా కంపించాయి. గాడి తప్పి శృతి కోల్పోతుంటే అయిపోయాడింక అనుకున్నారంతా.

ఆ సమయాన ఓ సన్నటి కన్నీటి పొర తెరచాపలా కృష్ణ కనుపాపల్ని కప్పేసిన విషయం...

క్షణంలో వాడి గుండె చెమ్మగిల్లిన విషయం... బహుశా కొడుకు ఆంతర్యం ఎరిగిన కన్నతల్లి సంగీత హృదయమొక్కటే పసిగట్టి ఉంటుంది.

ప్రేక్షకుల గ్యాలరీలో కూర్చొన్న సంగీత తన తనయుడి అంతర్లీన ఆర్ద్రతని బేలగా తడిసిన తన కనుకొనలతో తడిమి తడిమి ఉగ్గబట్టి చూస్తోంది.

స్ప్లిట్ సెకండ్‌లో అలర్టయిన కృష్ణ గొంతు సరిచేసుకుంటూ గాన రసావిష్కరణలో మునిగిపోయాడు. పట్టు తప్పకుండా పట్టుదలతో కరతాళధ్వనుల మధ్య పాట పూర్తిచేశాడు,

గీతిక వంతు వచ్చింది.

సవ్యంగా పాడితే ఈ అమ్మాయి గెలుపుఖాయం అని నిర్ధారణ కొచ్చారంతా.

అనుకోనిది జరగడం... ఇలా జరిగితే బాగుండని అనుకున్నది జరక్క పోవడం... అదే కదా విధి!

గీతిక శ్రావ్యంగా పాటెత్తుకుంది.

''చీకటితో వెలుగే చెప్పెను నేనున్నాననీ
ఓటమితో గెలుపే చెప్పెను నేనున్నాననీ
నేనున్నాననీ నీకేం కాదనీ
నిన్నటి రాతని మార్చేస్తాననీ...''

ఆ పాప సుమధురంగా పాడుతుంటే మౌనముద్రలోకి జారారంతా, లయబద్ధంగా సాగుతున్న ఆ గానాలాపనలో చిన్న అంతరాయం...

గీతికకి పాలమారింది.

శృతి చేసుకుంటూ పాట కంటిన్యూ చేసింది లలిత లలితంగా...

కానీ కుదర్లేదు.

గొంతు జీరబోయింది. సుస్వరగానం అపస్వరవ్రణసమానమై పోయింది.

అలా పాట పూర్తయ్యేసరికి మధ్యమధ్యలో ఒకటి కాదు మూడుసార్లు బొంగురు గొంతుతోనే పాడింది. ఆమె గొంతు ఆమెకే సహకరించని అసహాయపు స్థితి.

మూడుసార్లు దొర్లిన తప్పిదాల వల్ల ఆ అమ్మాయికి కృష్ణకంటే రెండు మార్కులు తగ్గాయి.

విజయం ఒక్కరినే కదా వరించాల్సింది.

గీతిక ఊహించని విధంగా అపజయపు పాము నోట దూరితే... కృష్ణ ఆకస్మికంగా గెలుపు మెట్లపైన నిలబడ్డాడు.

ప్రేక్షకుల గ్యాలరీలోంచి వీక్షిస్తోన్న రాగిణి కంగారు పడింది. కూతురు పరాభవం చెందిందని కాదు! ఓటమి చురకత్తై ఆ లేత హృదయాన్నెక్కడ ముక్కలు ముక్కలు చేస్తుందోని... రోదనతో ఆ పిల్ల గుండె ఎక్కడ పగిలి పోతుందోనని.

కానీ అలా జరగలేదు.

ఒక శాంత యోగినిలా... ప్రశాంత ధీర గంభీర గోదారి నదీమ తల్లిలా... నిబ్బరంగా ఉండిపోయింది గీతిక. ఆమె అంతరంగం అల్లకల్లోలమై పోలేదు తల్లి ఊహించినట్టు. సమతూకంగానే ఉంది.

---

కవిత



## ప్రశ్నోపనిషత్తు

వేట కొడవళ్ళలా కన్పించే ప్రశ్నార్థకాలు
సూటిగా వచ్చి, వాడిగా ఒ సుసుకు పోయే
ప్రశ్నల చివర అంగరక్షకుల్లా నిలబడి భయపెట్టేవి.

మెలకువలో వేధించే ప్రశ్నలన్నింటినీ
చుట్టగా చుట్టి, కనురెప్పల కింద మడిచి
సుషుప్తిలోకి జారిపోతుండేవాణ్ణి,
సమస్యాపూరణం స్వప్నంలోనైనా
జరుగుతుందేమోనన్న ఆశతో.

కానీ స్వప్నాలు సంకుచితాలు
వాంఛా వంచితాలు, మలిన చిత్రాలు
శుష్క మనోభావాలకు నకళ్ళు.

ప్రశ్నలకు నిర్భీతిగా ఎదురు నించోడమే నిజాయితీ
ప్రశ్నల నీడనే ప్రగతి అని తెలిశాక
ప్రశ్నలే నా చేతిలో పాశుపతాలు, పాంచజన్యాలు,
ఉనిక్కి ఊడలు, అస్థిత్వానికి పునాదులు.

ఇప్పుడు ప్రశ్నార్థకాలు
నర్తించే దీప శిఖల్లా,
మొలకెత్తిన పిడికిళ్ళలా,
నేలని దున్నే నాగలి మొనల్లా
అగుపిస్తుంటాయి జ్వలించే నయనాలకు.

-ఆనంద మురళి
09034179713

అదే అంతుపట్టలేదు రాగిణికి.

చిన్న అపజయాన్ని కూడా భరించలేని తన చిట్టి తల్లి ఈ ఓటమినెలా తట్టుకుంటుందోనని! ఒక రకంగా భయం వేసింది కూడా... వేదనని పైకి కన బడనీయకుండా చిరునవ్వులొలుకుతూ గీతిక తన వైపొస్తుంటే!

ఈ గ్యాప్‌లో రెండు సంఘటనలు జరిగాయి.

ప్రోగ్రామ్ చిత్రీకరణ పూర్తయి ప్యాకప్ చెప్పాక ''గీతికక్కా! నేను విన్ అయ్యాను. ప్రైజ్ మనీ నాకే!'' పరుగెత్తుకొని గీతికకు ఎదురు వెళ్ళిన కృష్ణ గొంతులో గెలిచానన్న ఆనందం కన్నా గిఫ్ట్ కొట్టేసా నన్న సంబరమే అధికంగా ఉంది.

అభిమానంగా వాడి తల నిమురుతూ ''కంగ్రాట్స్ కృష్ణా'' అంటూ షేక్ హ్యాండిచ్చింది.

''మా అమ్మా హాపీగా ఉంటుందక్కా!'' ఆనందం వ్యక్తపరుస్తూ తల్లిని కలుసుకోవడానికి అటువైపు వెళ్ళాడు కృష్ణ.

గీతిక తన తల్లి చెంతకు వెళ్లింది.

రెండవది-

కృష్ణ - గీతికలు కలుసుకున్న ఆ టైమ్ గ్యాప్‌లో రాగిణి భర్తకు ఫోన్ చేసింది.

భార్య ఫోన్ కాల్ రిసీవ్ చేసుకున్న సందీప్ మొదట నమ్మలేక పోయాడు. భార్య ఆటపట్టిస్తుం దేమోననుకున్నాడు. కాని ఆమె పదే పదే చెప్ప డంతో నీరసపడిపోయాడు. గెలుపు ఖాయం అను కున్నాక ఓటమి పాలవడం ఎవరైనా జీర్ణించుకోలేని విషయం. ఆ స్థితిలో ఉన్నాడతను.

దగ్గరకు వెళ్ళిన గీతిక ''సారీ మామ్!'' అంటూ తల్లిని హత్తుకుంది.

హర్టయిన కూతుర్ని ఎలా సముదాయించాలో తెలుసు రాగిణికి. లోపల కొంత బాధగానే ఉన్నా కూతురి సమక్షంలో ఆ ఫీలింగ్స్ బయటపడ నీయ లేదామె.

''నెవర్ మైండ్ మై చైల్డ్! బెటర్ లక్ టు నెక్స్ట్ టైమ్!'' అంటూ వాడిన వసంతమై ఎదుట నిలిచిన గీతిక నుదుటిని ప్రేమగా ముద్దాడింది.

ఈ సంఘటన జరిగిన రెండు నెలల తర్వాత-

రాగిణికి జగిత్యాల నుండి ఫోనొచ్చింది. విషయం తెలిసి స్థాణువై పోయింది!

ఆ కాల్ చేసిందెవరో కాదు.. సంగీత!!

అప్పుడు కదిపింది రాగిణి తన కూతుర్ని. ఆ రోజున టీవీ పోటీలో అసలేం జరిగిందని? గీతిక ముందు తటపటాయించింది. అయినా పెదవి విప్పక తప్పలేదు.

చెప్పసాగింది...

''పాడుతా - జూనియర్స్ కాంటెస్ట్'' కార్య క్రమం రికార్డింగ్ జరుగుతున్న సమయాన... ఫిఫ్త్ రౌండ్‌కి ముందు నిర్వాహకులు రెండవ విడత స్మాల్ బ్రేకిచ్చిన ఆ కొద్ది గ్యాప్‌లో...

బాత్రూమ్ కొరకు పక్కగదిలోకి ఒంటరిగా వెళ్ళింది గీతిక.

''అక్కా!'' అన్న పిలుపు వినపడింది ఆప్యా యంగా.

తలతిప్పి చూసింది. తనని వెంబడించి వస్తోన్న కృష్ణ వెనకాల కనబడ్డాడు. అమాయకంగా మొహం వేలాడదీసుకొని!

ఆ కుర్రాడి పిలుపు అచ్చు తన తమ్ముడు 'నాని' గాడి సంబోధనలాగే అనిపించింది.

వాడి ముఖంలోకి చూస్తూ ''చెప్పు కృష్ణా...'' అనడిగింది.

వాళ్ళిద్దరు తప్ప అక్కడెవరు లేరు.

చెప్పలేక చెప్పలేక చెబుతున్నట్లు 'బలవంతంగా పెదాల్ని విప్పదీస్తూ ''నే... నేను గెలవాలక్కా...'' అన్నాడు దైన్యంగా.

వాడి మాటల్ని స్పోర్టివ్‌గా తీసుకొని నవ్వేస్తూ ''ఓకే! బెస్టాఫ్ లక్..'' చెప్పింది మనస్ఫూర్తిగా,

''నువ్వోడాలక్కా...'' అన్నాడు మెల్లగా.

భూగోళం విరిగినట్టు అదిగో అప్పుడు ఉలిక్కి పడింది!


వాడి వదనం తడి ముద్దలా అవడం గమనిం చింది.

నిలువుగా తలూపుతూ ఆ చిన్నారి నోట్లోంచి ''మరే... మరే... నే గెలవాలంటే... నువ్వోడాల కదక్కా...'' అనే మాటలు ముద్దలై రాలి పడ్డాయి.

కనుకొనలు కన్నీటి శకలాల్ని విదిలిస్తుంటే పగి

## మనమీదేసర్రోయ్!

సరసి





లిన కుండలోంచి భళ్లున నీళ్ళొలికినట్టు భోరుభోరున ఏడ్చాడు.

గీతిక పజిలయ్యింది.

వండరవుతూ 'ఈ అబ్బాయి ఏంటిలా...?' ఆ కుఱ్ఱాడి వంక విస్మయంగా చూసింది.

కృష్ణ చప్పున గీతిక పాదాల మీద పడ్డాడు. భక్తుడు భగవంతుడి చరణాలని ఆశ్రయించినట్టు!

స్టన్నయ్యింది గీతిక.

తన చిట్టిచేతుల్తో ఆ అమ్మాయి కాళ్ళని బలంగా బంధించేసి విలపించాడు.

వాడు చేసిన చర్యకు ముల్లోకాల్లో ఎక్కడున్నా... ఏ దేవుడైనా గుండె కరిగి దిగి రావాల్సిందే! ప్రేమగా వాడిని అక్కున చేర్చుకోవాల్సిందే!

ఎంతటి నరరూప రాక్షసుడి రాతిగుండెలోనైనా తేమ ఊటలా చేరాల్సిందే! జాలిగా వాడిని హృదయానికి హత్తుకోవాల్సిందే!

తన నిష్కల్మషమైన కన్నీటి పూలతో సోదర సమానురాలైన గీతిక పాదాన్ని కడిగేస్తున్నాడు. కఠిన శిలల్ని సైతం కరిగించే కరుణరసాత్మక కన్నీటి జలపాతమది.

కాసేపటిదాకా అసలేం జరుగుతుందో ఆ అబ్బాయేం చేస్తున్నాడో తెలియని అయోమయంలో పడిపోయింది గీతిక.

''అరే! ఏడుస్తున్నావెందుకు చిన్నా? లే...లేలే.''

మమ్మీయో డాడీయో కోపగించినప్పుడు ఏడ్చే తన తమ్ముడిని చేరదీసి ఊరడించినట్టు.... కృష్ణని సముదాయించే ప్రయత్నం చేసింది.

పట్టు వదల్లేదా కుఱ్ఱాడు. వదలకుండా ఆ అమ్మాయినలాగే కరుచుకు పోయాడు.

యమపాశం తరుముకొస్తుంటే శివలింగాన్ని గాఢ ఆలింగనం చేసుకొని దుఃఖ సముద్రుడైన బాలమార్కండేయుని గురించి తెలుగుమాష్టారు చెప్పిన కథ గుర్తుకొచ్చిందామెకి ఆ క్షణంలో.

విచలితురాలయ్యింది.

వంగి బలవంతంగా వాడి చిట్టిచేతుల్ని విడదీసి లేవనెత్తింది. పెద్ద ఆరిందాలా కన్నీటిని తన చేత్తో తుడిచేసింది. ఆమె కళ్ళలోకి సూటిగా చూళ్ళేక పోయాడు.

వాడి జబ్బ పట్టి కుదుపుతూ ''ఏడుస్తారా ఎవరైనా? ముందు విషయం చెప్పు...'' అనడిగింది సౌమ్యంగా.

ఏడుపాపుతూ తనకి తెలిసిన పరిజ్ఞానంతో చెప్పాడిలా క్లుప్తంగా.

''కృష్ణ తండ్రి ఫణి. అదనపు కట్నం తేవాలంటూ భార్యను కొట్టి పుట్టింటికి తరిమేసాడు. కృష్ణ తాతయ్య లేడు. అమ్మమ్మ దగ్గర అంతడబ్బు లేదు. ఈ 'పాడుతా - జూనియర్స్ కాంటెస్ట్'లో విజేతకు లక్ష రూపాయల చెక్ గిఫ్టిస్తున్నారు. తను గెలిస్తే ఆ చెక్ తండ్రి కిచ్చేసి అమ్మని తీసుకొని నాన్న దగ్గరికెళ్ళి పోతాట్ట''.

వాడు దీనంగా చెప్తోన్న తీరుకి గీతికకి జాలేసింది.

కృష్ణకు తెలుసు. గీతికను దాటి తాను ముందుకెళ్ళలేనని. పోటీలో గెలవలేనని, అందుకే తనని గెలిపించమని వేడుకుంటున్నాడు.

కన్నతల్లి కన్నీటి చారికల్ని తుడిచేయాలన్న ఆరాటం ఆ లేలేత బుఱ్ఱలో మొలిచినందుకు అబ్బురపడింది గీతిక. కృష్ణ కుటుంబం పట్ల సానుభూతి కంటే వీడి ఆలోచనా తీరుకి కరిగిపోయింది. అందుకే ఆలోచించింది.

''అక్కా! ప్లీజక్కా...'' ఆమె చేతులు పట్టుకొని అర్థిస్తున్నాడు దయనీయంగా 'నీ చేతిలోని చాక్లెట్ నాకివ్వవూ' అని ఎల్‌కేజీ కుఱ్ఱాడడిగినంత సింపుల్‌గా.

''ఇలా అడగమని మీ అమ్మ చెప్పిందా?'' వాడి కళ్ళలోకి తీక్షణంగా చూస్తూ నిలదీసింది.

సమాధానం ఏం చెప్పాలో సడెన్‌గా అర్థం కాలేదా కుఱ్ఱాడికి.

ఆమె మాటకి వాడి మొహం మాత్రం ఎఱ్ఱబడింది.

''ఛ ఛ! మా అమ్మ అలా ఎప్పటికీ చెప్పదక్కా! అమ్మ చాలా మంచిది. ఎంత కొట్టినా మా నాన్నంటేనే ద్వేషం లేదు. ప్రాణం... నేనేంటే కూడా!'' అంటుంటే సఱ్ఱున వాడి ముక్కుమీద రోషం మొలిచింది. కనుకొనల మాటున ఓ అశ్రుకణం తిరిగి తకుక్కుమంది.

''అంతమాట పట్టింపు ఉన్నవాడివి నాతో పోటీ పడి గెలువు'' రెచ్చ గొట్టింది.

ఏమనుకున్నాడో ఏమో?

అభిమానం అడ్డొచ్చినట్టుంది. మరి మాట్లాడకుండా తలొంచుకొని మౌనంగా వెనుదిరిగాడు.

''నాన్న లేడు కదా, మీ అమ్మ నిన్నెలా చదివిస్తోంది?'' కావాలనే బిగ్గరగా అడిగింది.

వెళ్ళిపోతున్న కృష్ణ ఆగి తలతిప్పాడు.

గద్గద స్వరంతో ''బీడీలు చుడుతుందక్కా!'' చెప్పేసి చకచకా కదిలి పోయాడు.

చెప్పడం ముగించింది గీతిక.

అందుకు-

గీతిక కా...వా... ల...నే ఓడిపోయింది!

ఒకరి దయాదాక్షిణ్యాలతో గెలిచాననే తప్పుడు సంకేతం వాడి లేత మనసులో నాటుకుపోకూడదు. అందుకే ఆ రోజలా సవాల్ విసిరింది. స్వంత ప్రతిభతో స్వయంగా గెలిచాననే ఆత్మసంతృప్తి జీవితాంతం ఆ పసి హృదయంలో నిలిచిపోవాలని!

గీతిక తన తల్లికిచెప్పిన ఈ సీన్‌ని. తన తల్లితో చెప్పుకొని ''భలే అయ్యింది గీతికక్కకు. నేనడిగితేనేమో బెట్టుచేసింది. పోటీలో ఎంచక్కా ఓడిపోయింది'' అంటూ కృష్ణ అమాయకంగా సంబరపడుతుంటే సంగీతకు తన కొడుకు గెలుపు విషయమ్మై అనుమానం కల్గింది.

తర్వాత అసలు విషయం అర్థమైందామెకు.

భర్త తనని స్వీకరించడానికి అవసరమైన డబ్బుని కృష్ణ గెలుచుకోవడానికి పరోక్ష కారకురాలు గీతికని!


సంగీత ఆ మరుక్షణమే కాల్ చేసిందక్కడికి. రాగిణి ద్వారా విషయ సేకరణ జరిపింది. సాయంత్రం విషయమంతా భర్తకి విశదపరిచింది రాగిణి.

కూతురు ఉన్నత వ్యక్తిత్వానికి గర్వపడ్డారా తల్లి దండ్రులు.

''చూశావా రాగిణీ! నీ శిక్షణలో అమ్మాయి మానవీయ విలువలతో ఎంత ఎదిగి పోతోందో? తనలో ఒక అద్భుతమైన గాయని రూపు దిద్దుకోవడమే కాదు. ఒక కళాకారిణిలో ఉండాల్సిన అపురూపమైన మానవత్వ శిఖరమూ దర్శనమవుతోంది. కళ కంటే కూడా గొప్పవి సత్కార్యం, సహకార తత్వం. స్వప్తస్వరాలే కాదు, సద్భావన సరాగాలు మనమ్మాయి గుండె గొంతుకలో పల్లవిస్తున్నాయి'' అంటూ కూతుర్ని ప్రశంసలతో ముంచెత్తాడు భార్య సమక్షంతో.

వాస్తవానికి గీతిక ఆ సమయంలో ఇంట్లో లేదు.

వయసుకి మించిన గీతిక మానసిక పరిపక్వతకి మురిసిపోయారా దంపతులు.




*

రచయిత సెల్ నెం: 94402 36055